# ఇందిరమ్మ ఇండ్ల అంశంలో పొరపాట్లు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**బెల్లంపల్లి,సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల అంశంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో సంబంధిత దరఖాస్తుల వివరాలను ఇలాంటి పొరపాటు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం రోజున జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 1, 4, 11, 20 వార్డులలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియ నిర్వహణలో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే



సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, నిర్ణీత గడువులోగా కేటాయించిన ప్రకారం లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు.

# గంజాయి పట్టివేత

**గుడిహత్నూర్,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మాన్నాపూర్ గ్రామంలో శుక్రవారం గంజాయి పట్టుకొని ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు ఎస్సై తెలిసిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం ప్రకారం కుమ్ర హన్మంతు అనే వ్యక్తి ఇంటిలో సోదాలు నిర్వహించగా అతని వద్ద 800 గ్రాముల ఎండుగంజాయి లభించిందన్నారు గ్రామ సమీపంలో తనకున్న వ్యవసాయ భూమిలో గంజాయి సాగు చేసినట్లు ఒప్పుకున్నాడని గంజాయి ని అమ్ముకుంటు సొమ్ము చేసుకుంటున్నాడని తెలిపారు.పట్టుబడిన గంజాయి విలువ సుమారు 20 వేల రూపాయల వరకు ఉంటుందని పంచనామా నిర్వహించి అతన్ని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది ఉన్నారు.



## రైతులు పొలంలో
# వరి కోయ్యలను కాల్చవద్దు

**- జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్**

**సోన్, డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్:**

రైతులు వరి కోసిన తర్వాత వరి కొయ్యలను కాల్చవద్దని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్



అన్నారు. మండలంలోని కూచన్ పల్లి గ్రామంలో వరి కోయ్యల మీద, సోన్ మండల కేంద్రంలో మొక్కజొన్నలో అధిక యూరియా వాడడం మీద రైతులకి జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ అవగాహన కల్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట కోత కోసినా తర్వాత వరి కొయ్య లను కాల్చడం వల్ల నేల సారం దెబ్బతింటుందని, నేలలో మిత్ర పురుగులు నశించిపోతాయని తెలిపారు. కావున రైతులు వరి కొయ్యలను భూమిలోనే కలియబెట్టాలని సూచించారు. మొక్కజొన్న పంటలో అధిక యూరియా వాడడం వలన పెట్టుబడి పెరగడమే కాకుండా భూసారం దెబ్బతింటుందని తెలిపారు. అలాగే యూరియా బదులు నానో యూరియా వాడటం వల్ల అధిక లాభాలు, అధిక దిగుబడి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో వినోద్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ఎన్ఎస్‌యుఐ నాయకులు

**జన్నారం, డిసెంబరు 20, సూర్య మేజర్ న్యూస్ :**

పార్లమెంటులో నిండు సభలో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను శుక్రవారం జన్నారంలో ఎన్ఎస్ యుఐ నాయకులు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు రియాజుద్దీన్, సయ్యద్ ఫసియుల్లా, షాదుపాశా, దుమాళ్ళ రమేష్, మోసిన్, ఇమ్రాన్, మంద రాజేష్, నాగరాజు, ఉజేర్, పూర్ణచందర్, తదితరులు ఉన్నారు.



# నూతన మెనూ తప్పని సరిగా పాటించాలి

**-అడిషనల్ కలెక్టర్ డేవిడ్**



**వాంకిడి, డిసెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్**

వసతీ గృహ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన మెనూ ప్రకారమే భోజనాలు తయారు చేయాలని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను డిటిడివో రమాదేవితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వంట గది, భోజన శాల, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, పోషకాలతో కూడిన ఆహారం మాత్రమే వడ్డించాలని తెలిపారు. నిత్యం పారిశుద్ధ్య పనులు చేపడుతూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణంలో బోధన సాగించాలని అన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, పరీక్షలు నిర్వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సబ్జెక్ట్ టీచర్లు అన్నీ తరగతుల విద్యార్థులకు ఉదయం. సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు తెలుసుకున్నారు. ఎమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం, పాధ్యాయుల హాజరు రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆయన వెంట ఎస్సీ డెవలప్మెంట్ అధికారి సంజీవన్. డిసిఎస్వో వినోద్ ఎమ్మార్వో రియాజ్ అలీ, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# గంజాయి పై ఉక్కు పాదం

**బోథ్,డిసెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని పొచ్చెర బస్టాండ్ వద్ద గంజాయి మూటతో అనుమానంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకున్నట్టు ఎస్.ఐ ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోథ్ నుండి పొచ్చేర వాటర్ ఫాల్ వరకు పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా పొచ్చేర బస్టాండ్ వద్ద నేరడిగొండ మండలం రాజులతండా గ్రామానికి చెందిన బస్సీ చందర్ సింగ్ అనే వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండడంతో అనుమానంతో పట్టుకుని విచారించగా నిందితుడు తన పొలంలో గత సంవత్సరం కొంత గంజాయి పండించి దానిని బోథ్, ఇచ్చోడ మార్కెట్లలో అమ్మడానికి తీసుకువెళ్తున్న క్రమంలో పొచ్చేర బస్టాండ్ వద్ద నిందితున్ని పట్టుకున్నట్టు తెలిపారు. అతని వద్ద నుండి 480




గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు, దీని విలువ 12 వేల రూపాయలు ఉంటుందని, అన్నారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇలాంటి పనులు చేసేవారు ఇప్పటికైనా మార్పు తెచ్చుకోవాలని లేదంటే గంజాయి కొనుగోలు అమ్మకాలు చేసే వారిని కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. కాగా బోథ్ మండల పరిధిలో రెండు రోజుల వ్యవధిలో గంజాయి పట్టుకోవడం ఇది రెండవ సారి కావడం విశేషం.

# నస్పూర్ డిస్పెన్సరీలో వెల్ బేబీ షో

**శ్రీరాంపూర్, డిసెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలోని నస్పూర్ డిస్పెన్సరీలో వెల్ బేబీ షో కార్యక్రమాన్ని డి వై సి ఎం ఓ డాక్టర్ పి రమేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ, సేవ అధ్యక్షురాలు మాలతి హాజరైనారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ మాట్లాడుతూ వెల్ బేబీ సోలో పాల్గొన్న పిల్లలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పిల్లలందరూ మంచి అలవాట్లను చిన్నప్పటినుండే అలవాటు చేసుకోవాలని సెల్ ఫోన్‌కు దూరంగా ఉండాలని, అలాగే ఈ



పోటీల్లో గెలుపొందిన విజేతలకు సింగరేణి ఆవిర్భావ దినోత్సవమైన డిసెంబర్ 23న ప్రగతి స్టేడియంలో బహుమతులు అందచేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా దిష్టిబొమ్మ శవయాత్ర,దహణం

**బెజ్జూర్,డిసెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలో శుక్రవారం బహుజన సంఘాల అద్వర్యలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించారు.అనంతరం బస్టాండ్ ఏరియాలో ప్రధాన రహదారిపై దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రాజ్యాంగబద్ధమైన ఉన్నతమైన పదవిలో ఉండి రాజ్యాంగాన్ని రూపొందించిన డా.అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన హోం మంత్రిని తక్షణమే కేంద్ర ప్రభుత్వం భర్తరఫ్ చేయాలని వారు అన్నారు.అంతేకాకుండా యావత్ భారత ప్రజానీకానికి ఆయన క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. నిరసన తెలిపిన వారిలో బిఆర్ఎస్ సిర్పూర్ నియోజకవర్గ కో కన్వీనర్ కొండా రాంప్రసాద్,మర్తిడి గ్రామ యువకులు,బహుజన నాయకులు గోలేటి కొండయ్య,బుర్స సారయ్య, కుమ్మరి పోషం,దుర్గం బిబిన్,మల్లయ్య,దుర్గం తిరుపతి పాల్గొన్నారు.



## రైతుల ఖాతాలలో 51 కోట్ల 73 లక్షల రూపాయలు జమ

**- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**మంచిర్యాల,సూర్య మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 51 కోట్ల 73 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 41 వేల 307 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 9 వేల 799 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 3 వేయి 436 మంది రైతుల ఖాతాలలో 51 కోట్ల 73 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 22 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

## చిట్టి మెదళ్ళ లో గొప్ప ఆలోచన

**- విద్యార్థులను అభినందించిన ఎంఈఓ పరమేశ్వర్**

**సోన్, డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని కడ్తాల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చిట్టి మెదళ్ళకు గొప్ప ఆలోచన తట్టింది.ప్రతిరోజు తమ ఇంట్లో వినియోగిస్తున్న ప్లాస్టిక్ సంచుల వల్ల కలిగే పర్యావరణ సమస్యలను నివారించడానికి వాడిన పాత వార్తాపత్రికలు, పనికిరాని కాగితాలతో పేపర్ బ్యాగ్స్ ను తయారుచేసి పాఠశాలలో ప్రదర్శనకు పెట్టారు.ఈ విధంగా చిట్టి విద్యార్థులకు వచ్చిన ఆలోచన ఉపాధ్యాయులకు,పోషకులకు ఆశ్చర్యం కలిగించింది.ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఇళ్లల్లో ప్లాస్టిక్ సంచులకు బదులుగా పేపర్ బ్యాగులను మాత్రమే వాడతామని ప్రతిజ్ఞ చేశారు. పేపర్ బ్యాగులను తయారుచేసిన విద్యార్థులను ఎంఈఓ తోడిశెట్టి పరమేశ్వర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్ బాబు, మంగమ్మ, శైలజ, విజయవాణి,రాధ, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాఫ్రాపూర్ బిజెపి బూత్ కమిటీ ఎన్నిక

**సోన్, డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని జాఫ్రాపూర్ గ్రామంలో శుక్రవారం బిజెపి బూత్ కమిటీని ఎన్నుకున్నారు. బూత్ నంబర్ 142 అధ్యక్షుడిగా బర్ల శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వేముల ప్రకాష్, బూతు నెంబర్ 143 అధ్యక్షులుగా పూంద్రు మోహనరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నిమ్మల వంశీకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి ముత్యపెల్లి నరేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మడిసెమ్మ రాజు, మండల ప్రధాన కార్యదర్శి మేకల అశోక్, నాయకులు హరీష్ రెడ్డి,మార గంగారెడ్డి,బర్ల రాజారెడ్డి,జంగిలి రాకేష్,వన్నెల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## హనుమండ్ల మల్లయ్య స్మారక క్రికెటర్ టోర్నమెంట్

**తిర్యాణి,సూర్య మేజర్ న్యూస్ :** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర ధృడత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని తిర్యాణి మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమండ్ల జగదీష్ అన్నారు. శుక్రవారం రోజున తిర్యాని మాజీ జెడ్పిటిసి కీర్తిశేషులు హనుమండ్ల మల్లయ్య స్మారక అర్థం క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర ధృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని క్రీడాకారులు స్నేహభావంతో కలిసిమెలిసి ఆడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఆత్రం చంద్రశేఖర్, ఉప సర్పంచ్ తోట లచ్చన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు కిలిశెట్టి శంకర్, బుర్ర మధుకర్ హనుమండ్ల శంకర్,శ్రీనివాస్ గౌడ్, బొమ్మగోని బుచ్చ గౌడ్, గాడి పెల్లి అంజయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా పనిచేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ బిజెపి

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీకృష్ణదేవరాయలు**



**బెల్లంపల్లి, సూర్య మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.ఈ సందర్భంగా తాండూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర హోం మంత్రి అమిత్ షా వాఖ్యాలను వక్రీకరించి కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేస్తుందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని ఓడించడం కోసం తీవ్రంగా ప్రయత్నం చేసిందని స్వయంగా నెహ్రూ అంబేద్కర్ కి వ్యతిరేకంగా ప్రచారం చేసి ఓడగొట్టారని గుర్తు చేశారు. అంబేద్కర్ ని ప్రత్యక్షంగా రెండుసార్లు ఎన్నికల్లో ఓడగొట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.ఈరోజు కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కోసం మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు.కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్ కి భారతరత్న ఇవ్వకుండా అవమానించిందని అన్నారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని గుర్తు చేశారు.అంబేద్కర్ అడుగుజాడల్లో భారతీయ జనతా పార్టీ నాయకులు పనిచేస్తున్నారని అన్నారు. దళితులను గౌరవించి వారికి అన్ని రకాల హక్కులు కల్పించి దళితుల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న ఏకైక రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు.

## పోడు రైతుల సమస్యలు ప్రభుత్వం పరిష్కారించాలి

**- గిరిజనేతరులకు పోడు పట్టాలు అందిచాలి**

**-పెంబిలో కామ్రేడ్ వినోద్ మీశ్రా వర్ధంతి సభ**


**పెంబి, డిసెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్రంలో పోడు వ్యవసాయం చేస్తున్న దళితులకు పోడు పట్టాలను అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోడు పట్టాలను మంజూరు చేయాలని సిపిఐ (ఎం ఎల్ ) లైబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎండి కాజా మహిమొద్దీన్ డిమాండ్ చేసారు. శుక్రవారం పెంబి మండల కేంద్రంలో పోడు వ్యవసాయం చేస్తున్న దళిత పోడు రైతులతో




సమావేశం నిర్వహించి ప్రభుత్వాలు పట్టాల మంజూరుకు కృషి చేయాలని డిమాండ్ చేసారు.పెంబి మండలంలో గత 30 సంవత్సరాలనుండి వ్యవసాయం చేస్తున్న పోడు రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని తెలిపారు. రైతు కూలిలకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పేద ప్రజలను గుర్తించి అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ లైబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ వినోద్ మీశ్రా 26 వర్ధంతి సభను నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నిర్మల్ జిల్లా కార్యదర్శి మంచికంటి లక్ష్మణ్, మంచిర్యాల జిల్లా కార్యదర్శి లక్ష్మి కాంతం, జిల్లా కమిటీ నాయకులు వెంకటేష్, రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నూరి రాజేష్,నాయకులు అంది నర్సయ్య, పూంద్ర రవి, పోడు రైతులు పాల్గొన్నారు.

## డిగ్రీ 2,4,6 సెమిస్టర్ల తరగతులకు హాజరుకండి

**బెల్లంపల్లి, డిసెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2024-25 విద్యా సంవత్సరంలో చదువుతున్న విద్యార్థులు ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 2,4,6 సెమిస్టర్ల తరగతులకు హాజరుకావాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. 1,3,5 సెమిస్టర్లు పూర్తి చేసుకున్న బీఏ, బీకాం, బీఎస్సీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థిని విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయని వివరించారు. 21వ తేదీ నుంచి నిర్విరామంగా తరగతులు జరుగుతాయని అందుకు తగిన ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. కాగా,1, 3, 5 సెమిస్టర్లకు సంబంధించి వాయిదా పడిన మూడు పరీక్షలు ఈనెల 27, 28, 30వ తేదీలలో యథావిధిగా జరుగుతాయని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి తరగతులకు హాజరుకావాలని, పరీక్షలను కూడా విజయవంతంగా రాయాలని కోరారు.



## నిరుద్యోగులు కన్నవారికి భారం కావద్దు

**- యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలి**

**- సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ డా. రాజలింగు మోతె**

**మందమర్రి టౌన్, డిసెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.** నిరుద్యోగులు తమ కన్నవారికి భారంగా ఉండకుండా,స్వయం ఉపాధి వైపు మొక్కు చూపాలని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ డా. రాజలింగు మోతె అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాడ్యా వార్చా చాయ్ బెల్లం




చాయ్ స్టాల్ నిర్వాహకుడు, మందమర్రి పట్టణానికి చెందిన చదువుకున్న నిరుద్యోగ యువకుడు ఎనగందుల లోకేష్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా, స్వయం ఉపాధి రంగాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న నిరుద్యోగులు కన్న వాళ్లకు భారం కాకుండా స్వయం ఉపాధి వైపుముగ్గు చూపాలని సూచించారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉపాధి బాట పట్టి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. యువత మద్యం, మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దన్నారు.నిరుద్యోగ యువతఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం ఉపాధి పొందుతున్న యువతకు ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందజేయాలన్నారు.

## రుయ్యాడి గ్రంథాలయానికి పుస్తకాల పంపిణీ

**తలమడుగు డిసెంబర్ 20 సూర్య మేజార్ న్యూస్:** తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో శుక్రవారం మన పల్లె స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద గ్రంథాలయానికి రూ.15 వేల విలువ చేసే పోటీ పరీక్షల పుస్తకాలను ఆ సంస్థ అధ్యక్షులు బద్దం నర్సింగ్ రెడ్డి పంపిణీ చేయడం జరిగింది.అనంతరం గ్రంథాలయ సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు భావి ఉద్యోగులను తయారుచేసే ప్రయోగశాల అని తెలిపారు.ప్రతి ఒక్కరు తమ వంతుగా గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాల వికాస కో ఆర్డినేటర్ ప్రసూన్ రెడ్డి,కారోబార్ సంజీవ్ రెడ్డి,గొనేల గంగన్న,గ్రంథాలయ సభులు చైతన్య,మహేష్,నరేష్,కళ్యాణ్, వికాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

